# National Service Scheme (NSS)




**Event** : **Rally on National Voters Day**

**Date** : **25-01-2025**

**Place** : **Vijayawada**

Koneru Lakshmaiah Education Foundation
(Category -1, Deemed to be University estd. u/s. 3 of the UGC Act, 1956)
Accredited by **NAAC** as '**A++**' ❖Approved by AICTE ❖ ISO 21001:2018 Certified
**Campus:** Green Fields, Vaddeswaram - 522 302, Guntur District, Andhra Pradesh, INDIA.
Phone No. +91 8645 - 350 200; www.klef.ac.in; www.klef.edu.in; www.kluniversity.in
**Admin Off:** 29-36-38, Museum Road, Governorpet, Vijayawada - 520 002. Ph: +91 - 866 - 3500122, 2576129

Ref: KLEF/SA/NSS Cell/Events/2024-25 Date: 23-01-2025

**Orders of the Hon'ble Vice Chancellor dt.23-01-2025**

**CIRCULAR**

Sub: Conduction of Rally on National Voters Day on 25-01-2025 at Vijayawada – Reg.

Ref: Letter received from Mr. P.Srikanth Reddy, Programme Coordinator, KLEF NSS Cell and forwarded by Dr. K.R.S. Prasad, In-charge Dean (Student Affairs).

***

This is to inform you that the National Service Scheme (NSS) of KLEF will be conduct Rally on National Voters Day on 25-01-2025 at Vijayawada.

**Event** : Rally on National Voters Day
**Date** : 25-1-2025
**Place** : Vijayawada
**Timings** : 7.00 am to 11:00 am

Interested students can participate in this event.

For further information regarding this event contact Mr. P.Srikanth Reddy (Mobile No. 8466011222), Programme Coordinator, KLEF NSS Cell and Mr. P.Suresh, NSS Coordinator, (Mobile No. 9493171719).

**REGISTRAR**

**Objective:**

The objective of a rally on National Voters' Day is to spread awareness about the significance of voting in a democratic nation. It aims to encourage citizens, especially young and first-time voters, to register and actively participate in the electoral process. The rally promotes informed, ethical, and responsible voting to ensure free and fair elections. Ultimately, it seeks to strengthen democracy by empowering people to exercise their right to vote for a better future.

**Description:**

Rally on National Voters' Day is organized to highlight the importance of voting and active participation in democracy. It serves as a platform to encourage citizens, especially first-time voters, to register and understand their electoral rights. Through speeches, banners, and awareness campaigns, the rally spreads the message of informed and ethical voting. Participants, including students, activists, and officials, come together to emphasize the role of every vote in shaping the nation's future. Various activities like street plays, pledge-taking ceremonies, and interactive sessions are conducted to engage the public. The rally also educates people about fair elections and the impact of their choices on governance. By fostering a sense of responsibility, it aims to strengthen democratic values and promote higher voter turnout. Ultimately, the event inspires citizens to actively contribute to the electoral process for a better and more inclusive democracy.

**Outcome:**

The rally on National Voters' Day leads to greater awareness about the importance of voting and democratic participation. It encourages more citizens, especially young and first-time voters, to register and take part in elections. The event helps promote ethical voting practices, ensuring informed decision-making among the electorate. Ultimately, it strengthens democracy by increasing voter turnout and fostering a sense of responsibility among citizens.

**Impact on Society:**

The rally on National Voters' Day creates a positive impact on society by promoting active civic engagement and democratic responsibility. It fosters a culture of informed voting, leading to fairer elections and better governance. Increased voter participation strengthens the democratic system, ensuring that every voice is heard in decision-making. Ultimately, it empowers citizens to shape the future of their nation through responsible electoral participation.

| | |
|---|---|
| Name of the Event | : Rally on National Voters Day |
| Place of the Event | : Vijayawada |
| Date of the event | : 25-1-2025 |
| No. of Hours | : 7.00 to 11:00 am |
| No. of Participants | : Students: 293, Faculty: 10 |
| No. of Beneficiary’s | : 2456 |

**Event Photos:**







GPS Map Camera
Vijayawada, Andhra Pradesh, India
Old, Government Hospital Rd, Hanumanpet, Vijayawada, Andhra Pradesh 520003, India
Lat 16.512917° Long 80.617602°
25/01/2025 08:58:37 AM GMT +05:30
Google


KL UNIVERSITY
NATIONAL VOTERS DAY
SATURDAY
25 JAN 2025

**Press Clippings:**

సాక్షి

# ప్రజాస్వామ్యానికి పునాది ఓటు హక్కు



ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు

## అవగాహన ర్యాలీలో కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు

**భవానీపురం(విజయవాడపశ్చిమ):** ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కు పునాది వంటిదని, ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు సూచించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రి నుంచి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీని వారు ప్రారంభించారు. 'ఓటు వజ్రాయుధం', 'ఓటు వేయడం హక్కు మాత్రమే కాదు సామాజిక బాధ్యత', 'ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రజాస్వామ్యాన్ని గౌరవించడమే' వంటి నినాదాలతో కూడిన ప్లకార్డులు చేబూని విద్యార్థినీ విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. రాజ్యాంగం పౌరులందరికీ ఓటు హక్కు కల్పించిందన్నారు. కులం, మతం, జాతి వివక్ష లేకుండా పొందిన ఓటు హక్కును పవిత్ర హక్కుగా భావించాలని పేర్కొన్నారు. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం కోసం దేశంలోని యువత చిత్తశుద్ధితో ఓటును వినియోగించుకుని ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి పౌరుడికి ఓటు హక్కు కల్పించేందుకు ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

**ఓటర్ల నమోదుకు యువత కృషి చేయాలి**

పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థపై విశ్వాసం కలిగి స్వచ్ఛమైన వాతావరణంలో శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా చూడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. పౌరులను చైతన్యవంతులను చేసి ఓటర్లుగా నమోదు చేసే లక్ష్యంతో ఎన్నికల సంఘం ఓటర్ల నమోదు ప్రక్రియను చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఆర్డీఓ చైతన్య, ఎన్ఎస్ఎస్ స్టేట్ కో ఆర్డినేటర్ చంద్రమౌళి, జిల్లా కో ఆర్డినేటర్ కె.రమేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ బి.యుగంధర్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో ఆర్డినేటర్ అరవ రమేష్, వివిధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

26/01/2025 | | Page : 1
Source : https://epaper.sakshi.com/

epaper.eenadu.net

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

**విద్యాధరపురం, న్యూస్‌టుడే :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీన్ని సీపీ రాజశేఖర్ బాబుతో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. విజయవాడ పాత ప్రభుత్వ వైద్యశాల నుంచి పోలీసు కంట్రోల్ రూమ్ మీదుగా ఈ ప్రదర్శన తుమ్మలపల్లి కళాక్షేత్రానికి చేరింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, కులం, మతం, ప్రాంతం వివక్ష లేకుండా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక రోజైన జనవరి 25ను జాతీయ ఓటరు దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆనందదాయకమన్నారు. సీపీ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం పరిరక్షణలో ఓటర్ల పాత్ర ప్రధానమన్నారు. ముఖ్యంగా యువత ఓటు హక్కును పొందడం ద్వారా దేశం దిశ, దశ మారుతుందని చెప్పారు. ఆర్డీవో చైతన్య, ఎన్‌ఎస్‌ఎస్ రాష్ట్ర సమన్వయకర్త చంద్రమౌళి, జిల్లా కో-ఆర్డినేటర్ రమేష్ పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు తదితరులు



మాట్లాడుతున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్


హాజరైన వివిధ జిల్లాల కలెక్టర్లు, అధికారులు, విద్యార్థులు



చిన్నారుల నృత్య ప్రదర్శన

## చైతన్యం నింపిన ఓటరు దినోత్సవం

**విద్యాధరపురం:** తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జాతీయ ఓటరు అవగాహన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రసంగించారు. ఓటు హక్కు ప్రాధాన్యాన్ని వివరించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. పలు జిల్లాల నుంచి అధికారులు హాజరయ్యారు.

### ధర వరలు

**వం**కాయలు-14/20, టమాటా-12, బెండ-38, పచ్చి మిర్చి-28, కాకర-32, బీర-35, క్యాలీ ఫ్లవర్-20/15/, క్యాబేజీ-16, క్యారెట్-26, దొండ-36, బంగాళదుంప-26, ఉల్లిపాయలు-35, గోరు చిక్కుళ్లు-26, దోస-26, సొర-8/10, పొట్ల-20/25, అరటికాయ-5/6, చామదుంప-40, అల్లం-50 మునగ-10/12, ఆకు కూరలు (కట్ట)-2.50, కంద-60, బీట్‌రూట్-28, కీరదోస-30, బీన్స్-60, క్యాప్సికమ్-55, చింతకాయలు-55, నిమ్మ (డజను)-24/30, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-8, (నిన్నటివి). **నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.**

– ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ

Date : 26/01/2025 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo :

epaper.eenadu.net

# ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం

**విద్యాధరపురం, న్యూస్‌టుడే :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఓటు హక్కు వినియోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. దీన్ని సీపీ రాజశేఖర్ బాబుతో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. విజయవాడ పాత ప్రభుత్వ వైద్యశాల నుంచి పోలీసు కంట్రోల్ రూమ్ మీదుగా ఈ ప్రదర్శన తుమ్మలపల్లి కళాక్షేత్రానికి చేరింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు, కులం, మతం, ప్రాంతం వివక్ష లేకుండా 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక రోజైన జనవరి 25ను జాతీయ ఓటరు దినోత్సవంగా నిర్వహించుకోవడం ఆనందదాయకమన్నారు. సీపీ రాజశేఖర్ బాబు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యం పరిరక్షణలో ఓటర్ల పాత్ర ప్రధానమన్నారు. ముఖ్యంగా యువత ఓటు హక్కును పొందడం ద్వారా దేశం దిశ, దశ మారుతుందని చెప్పారు. ఆర్డీవో చైతన్య, ఎన్‌ఎస్‌ఎస్ రాష్ట్ర సమన్వయకర్త చంద్రమౌళి, జిల్లా కో-ఆర్డినేటర్ రమేష్ పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు తదితరులు

Date : 26/01/2025 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo :

విశాలాంధ్ర

ఆదివారం 26 జనవరి 2025 8 పేజీలు



కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది

- ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత పాత్ర కీలకం
- యువత ఓటర్లుగా పేరు నమోదు చేసుకోవాలి
- కలెక్టర్ జి. లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు



**విశాలాంధ్ర-విజయవాడ :** ప్రజాస్వామ్య పురోగమణానికి ఓటు పునాది వంటిదని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని యువత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు కోరారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమైన అవగాహన ర్యాలీని కలెక్టర్, సిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు అమ్యులమైనదని ప్రజాస్వామ్య సామాజంలో పౌరుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన అహింసా సాదనం ఓటు హక్కు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి మన రాజ్యాంగం పౌరులందరికి సమాన ఓటు హక్కును కల్పించిందన్నారు. అర్హత, మతం, కులం, జాతి వంటి వివక్షతలకు తావులేకుండా పొందిన ఓటు హక్కును పవిత్ర హక్కుగా పరిగణించాలన్నారు. ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్యం కోసం దేశంలోని యువత అత్యంత చిత్తశుద్ధితో ఓటు హక్కును వినియోగించుకుని ఇతరలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎటువంటి ప్రభావం లేకుండా దేశాన్ని ప్రపంచ దేశాలలో శక్తివంతమైన దేశంగా నిలబెట్టడంలో ఎన్నికల వ్యవస్థ కీలక పాత్ర వహిస్తుందన్నారు. 1950వ సంవత్సరంలో ఏర్పాటైన భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక రోజైన జనవరి 25వ తేది జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం అనందదాయకమన్నారు.

Date: 26/01/2025, Edition: 100(Krishna), Page: 1
Source : https://epaper.visalaandhra.com/

ఆంధ్రప్రభ



ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్ బాబు

# ప్రజాస్వామ్యానికి పునాది .. ఓటు హక్కే

- ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత పాత్ర కీలకం
- యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖర్‌బాబు

(ఆంధ్రప్రభ, ఎన్టీఆర్ బ్యూరో)

ప్రజాస్వామ్య పురోగమణానికి ఓటు పునాది వంటిదని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని ప్రజా స్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని యువత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు కోరారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రి నుండి ప్రారంభమైన అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, సిపి ఎస్.వి. రాజశేఖర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు అమ్యులమైనదని ప్రజాస్వామ్య సామాజంలో పౌరుడికి ఉన్న అత్యంత శక్తివంతమైన అహింసా సాదనం ఓటు హక్కు అన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి మన రాజ్యాంగం పౌరులందరికి సమాన ఓటు హక్కును కల్పించిందన్నారు. అర్హత, మతం, కులం, జాతి వంటి వివక్షతలకు తావులేకుండా పొందిన ఓటు హక్కును పవిత్ర హక్కుగా పరిగణించాలన్నారు. ఆరోగ్య కరమైన ప్రజాస్వామ్యం కోసం దేశంలోని యువత అత్యంత చిత్త శుద్ధితో ఓటు హక్కును వినియోగించుకుని ఇతరలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎటు వంటి ప్రభావం లేకుండా దేశాన్ని ప్రపంచ దేశాలలో శక్తివంతమైన దేశంగా నిలబెట్టడంలో ఎన్నికల వ్యవస్థ కీలక పాత్ర వహిస్తుందన్నారు. 1950వ సంవత్సరంలో ఏర్పాటైన భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక రోజైన జనవరి 25వ తేది జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం అనందదాయకమన్నారు. పౌరులను చైతన్యవంతులను చేసి ఓటర్లుగా నమోదు చేసే లక్ష్యంతో ఎన్నికల సంఘం ఓటర్ల నమోదు ప్రక్రియను చేపట్టడం జరిగిందన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువత తమ పేరులను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవడం ద్వారా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో భాగస్వాములు కావాలన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓటు హక్కును పొందలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు ఓటర్లుగా నమోదై ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థపై స్థిరమైన విశ్వాసం కలిగి స్వచ్ఛ న్యాయమైన శాంతియుత ఎన్నికల గౌరవాన్ని నిలబెట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు.

ఎన్నికలలో జాతి కుల మతాలకు తావులేకుండా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఓటర్లగా పేర్లను నమోదు చేసేకునేలా ప్రజలలో అవగాహన కల్పించేందుకు యువత కృషి చేయాలని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు కోరారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డివో చైతన్య, ఎన్ఎస్ఎస్ స్టేట్ కో ఆర్డినేటర్ చంద్రమౌళి, జిల్లా కో ఆర్డినేటర్ కె. రమేష్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బి. యుగ్రంధర్, పోర్మం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో ఆర్డినేటర్ అరవ రమేష్ వివిధ కళాశాలల విద్యార్ధిని విద్యార్ధులు ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్లకార్డు ప్రదర్శించి ర్యాలీలో పాల్గొన్నారు.

26/01/2025 | Krishna | Page : 16
Source : https://epaper.prabhanews.com

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం



జెండా ఊపుతున్న కలెక్టర్ లక్ష్మీశ, సిపి రాజశేఖరబాబు



# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది

## ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ, సిపి ఎస్.వి.రాజశేఖర్‌బాబు

**ప్రజాశక్తి - విజయవాడ :** ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ, నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు అన్నారు. ప్రజాస్వామ్య పురోగమనానికి ఓటు ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో యువత తప్పనిసరిగా ఓటు హక్కును నమోదు చేసుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామ్యులు కావాలని ఆకాంక్షించారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విజయవాడ పాత ప్రభుత్వాస్పత్రి నుండి చేపట్టిన అవగాహన ర్యాలీని కలెక్టర్, సిపి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పుటి నుండి మన రాజ్యాంగం పౌరులందరికీ ఓటు హక్కును కల్పించిందన్నారు. అర్హత, మతం, కులం, జాతి వంటి వివక్షకు తావులేకుండా పొందిన ఓటు హక్కును పవిత్ర హక్కుగా పరిగణించాలన్నారు. ఆరోగ్య కరమైన ప్రజాస్వామ్యం కోసం దేశంలోని యువత అత్యంత చిత్తశుద్ధితో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆర్‌డివో చైతన్య, ఎన్‌ఎస్‌ఎస్ స్టేట్ కో ఆర్డినేటర్ చంద్రమౌళి, జిల్లా కో ఆర్డినేటర్ కె.రమేష్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ బి.యుగంధర్, ఫోం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కో ఆర్డినేటర్ అరవ రమేష్, వివిధ కళాశాలల విద్యార్థులు ప్లకార్డు ప్రదర్శిస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.

Date: 2025-01-26, Edition:NTR, Pg.No: 2
Source: https://epaper.prajasakti.com

ఈనాడు
epaper.eenadu.net

# మీ ఓటు.. బంగారు భవితకు చోటు

**విద్యాధరపురం, న్యూస్‌టుడే :** "ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం.. ప్రతి ఒక్కరూ చైతన్యులై ఓటరుగా నమోదవ్వాలి. త్రికరణ శుద్ధితో ఓటును వినియోగించుకోవాలి.. అవినీతి పీచమణిచేలా... ప్రగతి పరిఢవిల్లేలా.. ముందడుగు వేసి నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని" ప్రముఖులు పిలుపునిచ్చారు.


నగరంలో ఓటరు చైతన్య వెల్లువ



కలెక్టర్ లక్ష్మీశకు అవార్డు అందిస్తున్న సీఎస్ విజయానంద్

జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గత సార్వత్రిక ఎన్నికల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీస్ పురస్కారాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఎన్నికల నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఎన్టీఆర్, కృష్ణా కలెక్టర్లు లక్ష్మీశ, బాలాజీలు ఈ అవార్డులు అందుకున్నారు. వీరితో పాటు వివిధ హోదాల్లో ఎన్నికల అధికారులుగా వ్యవహరించిన ముఖేష్ కుమార్ మీనా, పి.కోటేశ్వరరావు, హరీంద్ర ప్రసాద్, ప్రవీణ్ కుమార్, దినేష్ కుమార్, తమీమ్ అన్సారియా, జె.నివాస్, రంజిత్ బాషా, నకుల్ జిందాల్, జగదీష్, మల్లికా గార్గ్, వినోద్ కుమార్, రాజ కుమారి, అంబేడ్కర్ పురస్కారాలు తీసుకున్నారు. ఉత్తమ ప్రతిభ చాటిన ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలు, సాంకేతిక సిబ్బందికి కూడా వీటిని అందించారు. రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్, జాయింట్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Date : 26/01/2025 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo :

**Participated Volunteers list**: